# నలుపు

— సింగరాజు రామచంద్రమూర్తి

ఒక్కసారి చుట్టూ చూశాడు శ్రీధర్. అందరూ కాఫీలు తాగడం పూర్తయింది. అతను అందుకోసమే ఇంతసేపూ ఆగింది. వక్కపొడి డబ్బా ముందుకు తోసి "హేవిట్. తరువాత-స్మోక్ చేసే అలవాటున్న వారు ఆ కార్యక్రమం చేయుచ్చు. నాకు అలవాటు లేనంత మాత్రాన మీరంతా మానరాదు" అని నవ్వాడు.

వక్కపొడి వేసుకున్నారే గాని సిగిరెట్ తీసేందుకు తటపటాయిస్తున్నారందరు! అది గమనించాడు శ్రీధర్. నవ్వి "భలేవాళ్ళే, తాగండి. నాకూ తాగాలనే ఉంటుంది. కాని ప్రయత్నించినా అలవాటు కాలేదు. ఆల్ రైట్ నేనూ తాగుతేగాని మీరు ప్రారంభించేలా లేరు. గోపాలరావుగారూ, నాకూ ఒకటివ్వండి స్వామీ.... నో, నో, ప్రసాదరావుగారు, మీ బ్రాండ్ ఒద్దు కింద పడిపోతాను" అన్నాడు.

"అదేమిటి సార్, నా బ్రాండ్ ఏమిటో చూడకుండానే ఎలా పసిగంటున్నారు" అన్నాడు పసాదరావు ఆశ్చర్యంగా

"మిమ్మల్ని చూస్తే తెలియడంలా మీ బ్రాండ్ ఏమిటో?" మీరేమీ అనుకోనంటే ఒకటి చెబుతాను. మీ బ్రాండ్ సిగిరెట్లు తాగే వారు. అందులోనూ బాగా రోజుకు రెండు మూడు పెటెలు లాగించేవాళ్ళ—పొగజూరి పోవడం అంటారు చూశారూ, అలా ఉంటారు మీరిది వరుకు ఇంకొంచెం ఎరుపు గంగులో ఉండి ఉండాలి!"

"రైటేనండి" అని నవ్వి "మా ఆవిడ అంటూ ఉంటుంది. నాకు గుర్తులేదనుకోండి" అన్నాడు ప్రసాదరావు.


అందరూ నవ్వారు.

కరెక్ట్. కావాలంటే నెలరోజులు మానేసి చూడండి. మీకొంచెం పూర్వపు రంగు వస్తుంది.... ఏం సుబ్బారావుగారు. మీకసలు అలవాటు లేదులా ఉంది సిగరెట్టు. కనీసం కంపెనీ కోసం ఒకటి...ఒద్దులెండి. అనవసరంగా అలవాటు చేసుకోకండి" అన్నాడు శ్రీధర్.

"అదేమిటి సార్, ఎలా కనుక్కున్నారు? నిజమే సిగరెట్టు కాదు కదా వక్కపొడి కూడా వేసుకోడు మా సుబ్బారావు".

నవ్వాడు శ్రీధర్. "సరిగ్గా దాని బట్టే చెప్పాను. సిగిరెట్ తాగేవాడు వక్కపొడి వేసుకుని తీరుతాడు. వక్కపొడి వేసుకునే వారందరూ సిగిరెట్ తాగకపోవచ్చును. కాని వక్కపొడి వేసుకోని వాడు మాత్రం ఖచ్చితంగా సిగిరెట్ తాగనివాడే! అది రూలు".

ప్రభాకరరావు "మీరు పరిశోధన ఎక్కువగా చేస్తారులా ఉందే" అనడిగాడు.



కథల

"నాకిదొక హాబీ ఉదాహరణకి మీదివిధం చేయి వాటం అవునా?"

"అవునండి" అన్నాడతను.

"సిగిరెట్ వెలిగించటం పట్టిస్తుంది. మీవంటి వాళ్ళు మర్డర్ చేస్తే దొరికిపోకుండా చాలా జాగ్రత్త పడాలి" అందరూ నవ్వారు.


నేను సరదాగా మాట్లాడుతున్నాను ప్రభాకర రావుగారు 'అతి'గా మాట్లాడితే క్షమించేయండి"

"నో,నో,నో ఆదేమిటి సార్. అలా ఎన్నటికీ అనుకోము" పెద్దగా అన్నాడు ప్రభాకరరావు.

"థాంక్స్. నా ఉద్దేశంలో మనమందరం ఉద్యోగం చేసేందుకు వచ్చినవాళ్ళం. అంతకు మించి మనమధ్య శత్రుత్వం లేదు. ఉంటే స్నేహం ఉండాలి కాని కలిసి బ్రతకవలసిన వాళ్ళం. నేనేదో అదృష్టం బావుండి ఆఫీసరు నయాను. అంతమాత్రాన మనం వర్గశత్రువులం కాము .... నాగేశ్వరరావు గారు, ఏమిటండి బాబూ, మీరివ్వేళ మేవిటి కాఫీ డబ్బులు తెప్పించినవాడివి నేనయితే. బైదిబై. మీకు 'నలుపు' అంటే అంత అసహ్యం ఎందుకండి బాబు?" అన్నాడు శ్రీధర్.

నాగేశ్వరరావు తెల్లబోయాడు "ఎలా కనుకున్నారు సార్" అన్నాడు.

"ఎలిమెంటరీ మైడియర్ వాట్సన్. మీరు ఎర్రగా ఉన్నారు. అది మొదటి పాయింట్. ఇక తరువాత-మీ పర్సు ఎరుపురంగుది. పెన్ను నలుపుకాదు. చివ్వరికి షూస్ ఎవ్వరూ బ్రవున్ వేయడం లేదు. మీరు వేశారు. బూట్లు తప్పకుండా నలుపు వుంటాయి సాధారణంగా. అవి కూడా వేయలేదంటే...మా లాంటి నల్లటి వారిని దయచూడండి స్వామి, ఇక్కడ ఉన్న



## పోటీలో రెండవ బహుమతి రు. 1000 పొందిన కథ

ళ్ళు నేను మీకు తప్పనకద" అని నవ్వాడు.

"అయ్యొయ్యొ. అలా అనకండి సార్ మీకేమిటి, మిమ్మల్ని నలుపు కింద లెక్క వెయ్యనక్కరలేదు" అన్నారెవరో.

"నో. ఏదో ఆఫీసర్ని అని మీరంటే మాత్రం నాకు తెలియదుటండీ? నా శరీరం నాకు గుర్తేకదా? శుభ్రంగా నల్లటి వాళ్ళలో లెక్కనేను".

"నాగేశ్వరరావుకి నలుపు గురించి ఎటువంటి అభిప్రాయం లేదు సార్-వాళ్ళావిడకి" అన్నాడు ప్రభాకరరావు.

శ్రీధర్ ఒక్కసారి తలెత్తి నాగేశ్వరరావు వంక చూసి "మీ మిసెస్‌కా, నలుపంటే అసహ్యమా?" అనడిగాడు.

నాగేశ్వరరావు కొంచెం ఇబ్బందిగా ముఖం పెట్టి "ఏదో లెండి, తను బాగా ఎరుపు. అందుకని.... నాకు అటువంటివేమీ లేవు. కానీ తన కోసం"... అన్నాడు.

శ్రీధర్ అతని వైపునుంచి ముఖం తిప్పుకుని కిటికీలోంచి బయటికిచూస్తూ "ఆల్ రైట్ నాది ఒక్కమనవి. అందుకే పిలిచాను. ఆఫీసులో మంచి వాతావరణం ఉండాలి. అదీ నా కోరిక. ఎవరు ఎవరికీ శత్రువులు కారని చెప్పాను కద. నా 'ఈ' కుర్చీకి గౌరవం ఇవ్వండి- అందులో ఉన్నంతసేపూ నాకూ ఇవ్వండి. తరువాత నేను మామూలు శ్రీధర్నే-మీలో ఒకడిని. అలా నన్ను చూడమని నా కోరిక. థాంక్స్" అని లేచాడు.

ఇంకాసేపు ఈ సమావేశం సాగుతుందని సరదాగా అనుకుని విశ్రాంతిగా కూర్చునిఉన్న అందరూ లేచారు. శ్రీధర్‌తో చేయి కలిపి వెళ్ళిపోయారు గదిలోంచి.

వాళ్ళు వెళ్ళిన కాసేపుదాకా అలానే నిలబడి ఉన్నాడు శ్రీధర్ కిటికీలోంచి చూస్తూ. కిటికీ అద్దంలోంచి అతని ముఖం అతనికి లీలగా కనబడుతోంది. నవ్వుకున్నాడు" నలుపు కద. ఎంతటి వెలుతురు పడినా కొట్టొచ్చినట్లు కనబడుతుంది" అనుకుని, అంతలోనె వెనక్కి తిరిగి కాలింగ్ బజర్ నొక్కాడు. ప్యూన్ వచ్చాడు వినయంగా లోపలికి.

"నాగేశ్వరరావు గారిని ఒక్కసారి రమ్మనమను" అన్నాడు.

కాసేపటికి "పిలిచారా సార్" అంటూ వచ్చాడు నాగేశ్వరరావు.

"కూర్చోండి. ఎలా ఉంటుంది మీ సీటు?" అనడిగాడు.

నవ్వాడతను "మీరు ఎరగనిదేముంది సార్. మొత్తం మన డివిజన్‌కి కావలసిన స్టేషనరీ కొనడం. బ్రాంచి ఆఫీసులకి పంపడం వగయిరా" మళ్ళీ నవ్వాడు.

"నో అదికాదు నేనన్నది. నాకవన్నీ తెలుసు. ఎలా చేస్తున్నారు? ఐమీన్, మనకి సప్లయి చేసేవారిని ఎలా చూస్తున్నారు?"

"పర్సంటేజీ సార్".


"అంటే?"

---

ఎవరు

-జి. యస్ ఆర్.

---




---



ఎక్కువ

"మన దేశంలో అభ్యుదయ రచయితలు ఎక్కువా? విప్లవ రచయితలు ఎక్కువా?" అడిగాడు రామ్ శ్యామ్‌ని.

"ఇద్దరూకాదు. తి.ర రచయితలు ఎక్కువ...." అన్నాడు శ్యామ్.

"అంటే?" అడిగాడు రామ్.

"తిరుగుటపా రచయితలు..." చెప్పాడు శ్యామ్.

—వై. హేమబిందు (డోర్నకల్)

---

"చాలాకాలంగా ఏర్పాటు చేశారు సప్లయి చేసిన దానిలో ఇంత అని. మీ కవన్నీ వివరంగా చెబుతాను. ఫైలుంది లెండి దానికి వేరేగా." నవ్వాడు నాగేశ్వరరావు.

తన చేతికిందనున్న డ్రాయరు సొరుగు లాగుతూ "చాలా కాలంగా అంటున్నారు ఆ రేటు మార్చలేదా? ధరలు పెరిగాయి కద?" అన్నాడు శ్రీధర్.

ఇద్దరూ నవ్వేశారు "నేను ఈ సీటులోకి రాగానె అదే చెప్పాను సార్. ఇదివరకులా ఇస్తే కుదరదు మార్చాలి" అని.

"అవును మరి బిల్లుకూడా పెంచారా? అంటే మనంకొనే వస్తువులుకూడా పెంచారా అని"

నాగేశ్వరరావు క్షణం తటపటాయించాడు. తరువాత "అన్నీ తెలుసున్నార్ మీకు. మీ దృష్టి నుంచి ఏ విషయమూ తప్పించుకోలేదు" అని నవ్వి. "బాగా పెంచాను సార్. ఇదివరకు ఇన్ని రకాలెక్కడ కొన్నారు సార్? నేను వచ్చాకనే తమముందు ఆఫీసరుగారికి చెప్పి-బాగా పెంచాను సార్; ఆయన దేముడులాంటి వారు సార్. ఆయనకివ్వవలసింది కరెక్ట్‌గా చూసుకునేవారు. మనం ఏం కొన్నా ఆయనకి పదేం కాదు. తరువాత్తరువాత నామీద నమ్మకం కలిగి, ఎంతిస్తే అంత పుచ్చుకునేవారు. వివరాలు అడక్కుండా; నాకెందుకు సార్ అన్యాయం. అందులోనూ ఆఫీసర్ని అన్యాయం చేస్తానా? మీరు చల్లగా చూస్తేగద ఈ సీటు నాకుండేది; ఎప్పటికప్పుడు చాలా కరెక్ట్‌గా....



తీరిక

"తీరిక సమయాల్లో మా అమ్మ ఏం చేస్తుందో తెలుసా ?" అడిగింది ఉమ. రమని.

"నీకు పాఠాలు చెబుతుందా ?" అంది రమ.

"కాదు, నా తల్లో పేలు చూస్తుంది" చెప్పింది ఉమ.

—వై. హేమబిందు (డోర్నకల్)

మీకయినా అంతేసార్ ! నన్ను నమ్మండి మీరు. అనుమానం వస్తే ఈసీటులోంచి తీసేయండి".

"ఆల్ రైటాల్ రైట్, ఒక్కటి చెబుతున్నాను గుర్తుంచుకోండి. ఆయన లాంటి వాడిని కాను నేను. నాకేమీ అక్కరలేదు."

తెల్లబోయాడు నాగేశ్వరరావు "అదేమిటి సార్ ?"

"ఎస్. అదంతే. నాకు ఇటువంటి వాటాలు అక్కరలేదు. కనుక ఆఫీసర్కివ్వాలసిన మామూలు ఇక వాళ్ళనుంచి మీరు వసూలు చేయకండి. "మీరూ మానడం మంచిది" అని నా సలహా. చేస్తుంది తప్పుకదా. అది మానితే మంచిది కదా. ఏమయినా అదంతా మీ ఇష్టం అనుకోండి నాణ్యతలో మాత్రం రాజీ పడనవసరం లేదు—మనకి వాళ్ళిచ్చే మామూలు తగ్గిస్తున్నాము కనుక. నాకు పైస అక్కర లేదు".

"అవుననుకోండి సార్, కాని మనం ఈ రోజున వాళ్ళిచ్చేది వదులుకుంటే రేపు మీరు వెళ్ళి మరొకరొస్తే అప్పుడు కావాలంటే ఇవ్వరు సార్".

"పిచ్చి మాట. వాళ్ల వ్యాపారం చేసుకునే వాళ్లు నాగేశ్వరరావుగారూ ! నల్ల వ్యాపారం చేసేవాళు, నల్ల డబ్బు సంపాయించె వాళు. మనమేం చెబితే అది వింటారండి బాబూ... అతనుగాని 'నలుపు' అంటే గుర్తుకొచ్చింది, "రాంపండు" అని నాకో ఫ్రెండుండేవాడు. వాడు నా అంత నలుపు ! చిన్నప్పుడు తెలియక పెడతారు పేర్లు. కొందరి విషయంలో అది నవ్వులాటగా తయారవుతుంది, కొందరికి మాత్రం అతికినట్లు సరిపోతుంది. పెద్దయినాక ఎలా ఉంటారో ముందే ఊహించి ఎలా పెట్టగలిగారా అనిపిస్తుంది. మీ మిసెస్కి నలుపంటే అసహ్యం అన్నారుకదా మరి ఆవిడ పేరు...." మాట పూర్తి చేయకుండానే నవ్వేశాడు శ్రీధర్ అర్థయుక్తంగా.

నాగేశ్వరరావు కూడా నవ్వి "అదాసార్, మాఆవిడని చూసి పేరు పెట్టారనిపిస్తుందండి. పేరు స్వర్ణ. మా ఆవిడని పొగడడం భావ్యం కాదు కానండి నిజంగా అదే రంగు — మేలిమి బంగారంలా !"

"ఇప్పటికీ అంత రంగులోనూ ఉందా ?"

"అంతే."

శ్రీధర్ "ఐసీ, మీకెంతమంది పిల్లలు?" అనడిగాడు సర్దుకుని.

"అయిదుగురు సార్"

"ఆశ్చర్యమే విన్నాను ఇంతమంది పిల్లలు పుట్టినా ఇంకా ఆరోగ్యం. అందం. రంగు- ఆడవాళ్ళలో నిలబడటం కష్టం. అదీ నా ఉద్దేశం".

తేలిగ్గా నవ్వేశాడు నాగేశ్వరరావు "మా విషయంలో అలా కాదు సార్. నేనెలా ఉన్నాను చెప్పండి నిర్మొహమాటంగా".

"చాలా కుర్రాడిలా ఉంటారు. అయిదుగురు పిల్లలున్నారంటే నమ్మం".

"అదే సార్, తనూ అలానే ఉంటుంది" నవ్వేశాడు శ్రీధర్. "ఐసీ, అడక్కూడదు కాని ఒక్కప్రశ్న. ఇంతమంది పిల్లల్ని ఎందుకన్నారు?"

"మీక్కాబట్టి చెబుతున్నాను సార్. తనూ రంగు. నేనూ రంగు. తను చాలా బాగుంటుంది. నేనూ...." అని నవ్వి "బాగుంటాననే చాలా మంది అంటారు. అసలు తను నన్ను చేసుకున్నదే అందుకని" అన్నాడు.

"అవుననుకోండి, నా ప్రశ్నకి సమాధానం రాలేదు".

"అదేసార్ చెబుతూంట. ఇద్దరమూ బాగుంటాము కనుక మాకు ముత్యాల్లాంటి పిల్లలు పుడతారుట. పుట్టారు కూడాను చాలాబాగుంటారండి మా పిల్లలు. తన పోలికే అందరూను".

"అవును రైటే, కాని అంతమంది ఎందుకు?"

నవ్వాడు నాగేశ్వరరావు "మా ఆవిడకొక సిద్ధాంతం ఉంది. మీరేమీ అనుకోనంటే చెబుతా మరి".

"ఎప్పటికి ఏమీ అనుకోను చెప్పండి".

"నల్లటి దంపతులు తక్కువ పిల్లల్ని కనాలిట. అసలు వీలయితే కనకపోతే మరీ మంచిదిట. అలానే అందమయిన, ఎర్రటి వాళ్ళు ఎక్కువ మందిని కనాలిట. అప్పటిక్కాని




దేశంలో నల్లటి వాళ్ళు తగ్గి ఎర్రటివాళ్ళు ఎక్కువ కారుట".

"షైగాడ్! ఇంకా ఆ నలుపంటే కోపం తగ్గలేదన్న మాట".

"అదేమిటి సార్?"

"అదే-బిమీన్-అయిదుగురు పిల్లలుపుట్టాక కూడా.... ఎనీహౌ కంగ్రాట్స్! ఇంకా మీరు మీ అందచందాలను నిలుపుకోగలగడం అదృష్టమే".

"అదికూడా ఆవిడ పట్టుదలే సార్. చాలా ఖరీదయిన తిండి తింటాం సార్ మేము. పళ్ళు, పాలు, బాదం పాలు ప్రవహిస్తుంటాయి మా ఇంట్లో. అందరం ఆవిడ చెప్పినట్లు తినాలిసిందే. లేకపోతే ఊరుకోదు. "ఈగవాలితే జారిపోయేలా ఉండాలి చచ్చేదాకా" అంటుంది అని నవ్వి "నా జీతం మాత్రమే అయితే ఎప్పుడో అడుక్కు తినేవాడినండి. పైన మీలాంటివారి దయవలన డబ్బులు రాబట్టి కానీయండి. అంతా ఖర్చయిపోతుందండి. "మన పిల్లలకేం, కళ్ళకద్దుకుని పెళ్ళిచేసుకుంటారు" అంటుందండి పైగా. మా ఇంట్లో ఒక గది ఎ.సి తెలుసాండి? ఎవరం నల్లపడకూడదని".

"ఈ ఊరు ఊరంతా చేయిస్తే నాలాంటి వాళ్ళకూడా రంగువస్తుంది. సో. మీరు మాత్రం జాగ్రత్తగా ఉండండి. నా దృష్టిలో ఈ వర్షంలేజి పుచ్చుకోకపోవడం మంచిది. అందం ఆరోగ్యకరం కాదండి. థాంక్యూ".

నాగేశ్వరరావు వెళ్ళిపోయాడు. శ్రీధర్ మాత్రం తదేకంగా బల్లమీద గ్లాస్ టాప్‌లోకి చూస్తుండిపోయాడు. ఉండుండి పేపర్ వెయిట్ గిర్రున తిప్పాడు. ...తగిర్రునా సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయిందతని మనసు–

లాగి లెంపకాయ కొట్టింది స్వర్ణ తనని. అనుకోని ఈ సంఘటనకి అదిరిపోయాడు తను. "స్వర్ణా!" అన్నాడు ఆశ్చర్యంగా. అవును మరి అంత చనువుండేది తనకి. వాళ్ళఇంటికి రోజూ వెళ్ళేవాడు తను. ఎల్లప్పుడూ వాళ్ళ ఇంట్లోనే ఉండేవాడు. "పంచదార కొట్టులో మరో మనిషిని రాయించండి" అనేవాడు స్వర్ణ వాళ్ళ అన్నయ్య వేణు. అతను, తను క్లాస్‌మేట్స్. కలిసి, వాళ్ళింట్లో చదువుకునేవారు. అందరూ చాలా ప్రేమగా చూసేవారు తనని ఇంట్లో. స్వర్ణ అయితే తాము చదువుకునే గది లోనే కూర్చునేది ఎప్పుడూను "అతని నలుపుకి మనమ్మాయి ఎరుపుకి సరిపోతుంది. ఇవ్వరాదూ? బుద్ధిమంతుడు. రంగు మినహాయించి అతని లాంటి కుర్రాడిని తీసుకురావడం సామాన్యమా మనలాంటివాళ్ళకి?" అనేది వాళ్ళమ్మ.

వచ్చే వాళ్ళూ అదేమాట అనేవాళ్ళు. "అల్లుడు గారేరీ?" అనేవాడు స్వర్ణావాళ్ళ మేనమామయితే.

ఇలా అందరూ అంటున్నా స్వర్ణ ఏమీ అనకపోగా సిగ్గుపడినట్లు తలవంచుకుపోవడం చూసి తను ధైర్యం పెంచుకున్నాడు. స్వర్ణ తనదయితే అంతకన్నా అదృష్టం ఉంటుందా అనుకున్నాడు. తల్లిదండ్రులని ఒప్పించడం కొంచెం ఇబ్బందే అయినా ఒప్పించాలి అనుకున్నాడు. అలా "స్వర్ణ తనదయితే బాగుండును" అన్న ఆలోచన కలిగి, పెద్దదై "తనదే" నన్న నమ్మకంగా తయారయింది చివరికి.



## బందీ

బస్టాపులో ఓ అమ్మాయి నిలుచుంది.

"మీ అందాలచేతుల్లో బందీ అయ్యే అదృష్టవంతుడెవరో కదా" అన్నాడు అక్కడికొచ్చిన గోపాల్.

"మీరే.... మీకోసమే నేనిక్కడున్నది పద స్టేషన్‌కి" అందా ఆడపోలీసు.

-విజయ్ కె. సింగ్ (రాజమండ్రి)

అప్పుడు, డిగ్రీ పూర్తయి తను ఇంటికి వెళ్ళిపోయే రోజున "స్వర్ణని చూడకుండా ఉండాలిసి వస్తుంది" అన్న ఆలోచన తనని ప్రేరేపించింది. ఆమెని చేతుల్లోకి తీసుకోవాలని, ముద్దు పెట్టుకోవాలని. "వెళ్ళగానే నాన్నగారిని ఒప్పిస్తాగా. రెండు నెలల్లో పెళ్ళి చేసుకుందాముగా" అని చెప్పాలని–

బుగ్గ తడుముకుంటూ అన్నాడు. "అదేమిటి స్వర్ణా. నేనేమీ తొందరపడటం లేదు. ఈ సమ్మర్‌లో మన పెళ్ళి ఏర్పాటు చేయిస్తాను" అని.

"ఛీ. నిన్నా–నీ రంగు. నా రంగు చూసుకున్నావా? అందం, చదువు, ఉద్యోగం, డబ్బు, ఉండవలసిన వీటిలో ఒక్క డబ్బు తప్పిస్తే నీకు ఏది ఉన్నది? నీ నలుపు అంటుకుంటుందేమో నాలుగు తలంట్లు పోసుకుంటే గాని వదలదు. ఛీ" అని గిరుక్కున తిరిగి వెళ్ళిపోయింది.


మతి చెడినట్లయింది తనకి. "మరెందుకలా ప్రవర్తించింది. తనే ఆమెను అపార్థం చేసుకున్నాడా?" తలపులన్నీ అదే ఆలోచన.

తరువాత తెలిసింది వాళ్ళ అన్నయ్యకి తనతో చదవడం వలన మార్కులు బాగా వస్తున్నాయని, అందుకు అందరూ తనను గౌరవించేవారని వాళ్ళ నాన్న చేసిన ఆలోచన అది అని; తనని ఇంట్లో నిజంగానే గౌరవించింది స్వర్ణ వాళ్ళమ్మ ఒక్కతేనని;

"ఇప్పుడెలా ఉందో?" చూడాలనిపించింది శ్రీధర్‌కి. ఫ్యాన్‌ని, డ్రయివర్ని మెల్లిగా అనుమానం రాకుండా అడిగి కారేసు

చోటెక్కడ?

-శ్రీచంద్ర





మందులు

వెంకట్రావు వొంట్లో నీరసంగావుం దంటూ డాక్టర్ దగ్గరకెళ్ళాడు.

డాక్టర్ అతన్ని పరీక్షచేశాడు.

"మీకు వొంట్లో బావుండాలంటే ప్రకాం తత కావాలి. కొన్ని మాత్రలు రాసిస్తాను అవి తీసికెళ్ళి మీ ఆవిడ వెయ్యండి" అన్నాడు డాక్టర్.

—ఐ.పి. వాట్స్ (గోదావరిఖని)

కుని నాగేశ్వరరావు వాళ్ళఇంటి వైపు వెళ్ళాడు ఒకరోజు. సరిగ్గా వాళ్ళింటి ముందుకు రాగానే చాలా సడెన్‌గా బ్రేక్ వేశాడు. కీచుమంటూ శబ్దం చేస్తూ ఆగింది కారు.

బయటకి వచ్చిన స్వర్ణని చూశాడు. తల వంచి కాసేపు ఏదో బాగు చేస్తున్నట్లు చేసుకుని స్టార్ట్ చేశాడు మళ్ళీ.

అంత చప్పుడుతో కారాగడంతో ఏదో ఆక్సిడెంటయి ఉంటుందన్న ఆశతో వచ్చిన స్వర్ణ "ఊరికే అంత బ్రేక్ వేశాడెవడో సన్నాసి" అనుకుని వెళ్ళిపోయింది లోపలికి

"ఇదివరకటికన్న అందంగా వుంది. పెళ్ళి కాని పిల్లలా వుంది" అనుకున్నాడు శ్రీధర్.

ఇది జరిగిన పదిరోజులకి ఆఫీసంతాగుప్పు మంది నాగేశ్వరరావు సస్పెండయ్యాడన్న వార్తతో

"ఘోరం సార్. మీరు మంచివారని నమ్మాను సార్. ఇంత అన్యాయం చేస్తారని కలలో కూడా...." అంటూ చెప్పుకోబోయాడు నాగేశ్వరరావు.

"ష్, నేను ఇప్పటికీ మంచివాడినే మిస్టర్ రావు. అయితే రాగానే హెచ్చరించాను మిమ్మల్ని జాగ్రత్తగా ఉండమని. రోజులు మారిపోయాయండి. ఎవరో మన హెడ్డాఫీసుకి మీమీద కంప్లైయింట్ చేశారు. సస్పెండ్ చేయ మన్నది పై వాళ్ళేనని మీకూ తెలుసు. కాక పోతే నేను కొత్తగా వచ్చాను కనుక, మీ పాపంలో భాగం నాకు ఉండదన్న నమ్మ కంతో నన్నే విచారించమన్నారు మీ విషయం" అని క్షణం ఆగి "అయాం సారి, మీ మీద కేసు చాలా గట్టిగా ఉంది. సాక్ష్యాలు బలంగా ఉన్నాయి నేను ఎంక్వయిరీ ఏమీ ఉండ బోవచ్చును మీకూ తెలుసుకదా మన కంపెనీ ఇంగ్లీషు వాళ్ళు పెట్టినదనీ, ఇప్పటికీ వాళ్ళ పద్ధతులే అనుసరిస్తున్నామని మిమ్మల్ని నేను రక్షించలేకపోవచ్చును. ఇంతకు మించి నేను మాట్లాడకూడదు" అన్నాడు శ్రీధర్

సాయంత్రం తన ఇంటికి వచ్చిన స్వర్ణని చూసి లేచి నిలబడి "ఓ చాలా రోజులకి చూశాను. రా" అన్నాడు శ్రీధర్.

"నామీద కోపం మా ఆయన మీద చూ స్తున్నారా?" అనడిగింది స్వర్ణ కూర్చో కుండానే

నవ్వేశాడు శ్రీధర్. "సిల్లీ థాట్. మీ ఆయన మీదా-అయినా నీ మీద మాత్రం కోపం దేనికి?"

"కొట్టానని. మా పొట్టలు కొడితే మీకేం వస్తుంది?"

"'మీరు' అంటున్నావు. ఇదివరకు నువ్వు అనేదానివి గుర్తుందా?"

"ఇప్పుడు పెద్దవారయిపోయారు కదా సస్పెండ్ చేశారు గౌరవించక పోతే ఊర్కోంచే వెళ్ళకొడతారేమో" ఆమె గొంతు పూడుకుపోయింది.

"కూర్చో. కూర్చో ముందు. మన పరి చయం కొత్తా కూ కొత్తది కాదు. అప్పుడుగాని నేనే నని ఎలా తెలిసింది నీకు మీ ఆయనకి నేనేమీ చెప్పలేదే నిన్నెరుగున్నానని?"

"గుమాస్తా గురించి ఎవరూ పట్టించుకోరు గాని ఆఫీసరు గురించి మొత్తం వివరాలు తెలు స్తాయి. అయినా తెలియనట్టు నన్నడుగుతారేం?"

నవ్వాడు శ్రీధర్. "నీ ఎరుపు రంగు తగ్గ కుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నా వటగా".

మాట్లాడలేదు స్వర్ణ

"మొన్న మీఆయన చెప్పాడు పళ్ళరసాలు. విటమిన్లు, ఎయిర్ కూలింగ్ మొత్తానికి చాలా ఖరీదుగానే జీవిస్తున్నారు. ఇప్పుడు టాక్సీలో వచ్చారా?" అని నవ్వి "ఎండ తగ్గాకేబయలు దేరావు రంగు తగ్గకుండా. తెలివి కలదానివి" అన్నాడు.

కళ్ళు ఎర్రబడిపోయాయి స్వర్ణకి. పచ్చటి ముఖం ఎర్రబడింది. "చిన్న జీవితాలు, చిన్న మనుషులం. మీలాంటి వారికి కారులుతేం? మీరు చేసిన పనికి ఇక నీడకే గతి".

"నేను పంపించే వాడిని కద కారు? నీ లాంటి అందమయిన ఆడది రోడ్డున నడు స్తుంటే ట్రాఫిక్ ఆగదూ? పిల్లల్ని కన్న తల్లిలా లేవు. కాంప్లిమెంటుకి ఏమీ అను కోకు. ఇదివరకటికన్నా చాలా బాగున్నావు"


తల వంచుకుంది స్వర్ణ. కళ్ళనుంచి నీళ్ళు ఎత్తయిన వమిటమీద పడ్డాయి.

"అవునుకాని స్వర్ణా, మీ ఆయనకి జీతం ఎక్కువ. పైనవచ్చే డబ్బు చాలా ఎక్కువ. మరి ఈ కాస్త సస్పెన్షన్ తట్టుకోలేరా?"

తలెత్తి అతని కళ్ళలోకి చూసింది స్వర్ణ. "ఉద్యోగం పోగొట్టి మమ్మల్ని అడుక్కునేలా చేయాలనేకదూ మీ ప్రయత్నం?" అంది.

తేలిగ్గా నవ్వేశాడు శ్రీధర్. "పిచ్చిమాట. నా పయత్నం అక్కర లేదు. మీ ఆయన చేసుకున్నదే అంతా విను" అంటూ టేప్ రికార్డర్ ఆన్ చేశాడు.

చూశాను —రామకృష్ణ



నవ్వులు వినబడ్డాయి. తరువాత నాగేశ్వర రావు గొంతు "నేను ఈ సీటులోకి రాగానే అదే చెప్పాను సార్. ఇదివరకులా యిస్తే కుదరదు. మార్చాలి అని".

శ్రీధర్ గొంతు "అవును. మరి బిల్లు కూడా పెంచారా? అంటే మనం కొనే వస్తువులు కూడా పెంచారా? అని".

మళ్ళీ నాగేశ్వరరావు గొంతు "అన్నీ తెలుస్తాయి మీకు. మీ దృష్టినుంచి...."

అంతా విన్నాక ఆఫ్ చేసి, "మీ ఆయనకీ నాకు—నా గదిలో జరిగిన సంభాషణ ఇది. విన్నావుగా? ఇది చాలును ఉద్యోగం తీసేందుకు. ఇంకా సాక్ష్యాలు చాలా గట్టివి వున్నాయనుకో. లంచగొండిని నేను క్షమించను" అన్నాడు శ్రీధర్.

మాట్లాడలేదు స్వర్ణ.

"అయినా ఈ ఉద్యోగం పోతేమాత్రం—సంపాయించింది చాలదూ. అంత అడుక్కో వలసిన స్థితి ఎందుకొస్తుంది?"

"సంపాయించినదానిలో రూపాయి కూడా దాచుకోలేదు మేము" అంది తల వంచుకునే స్వర్ణ.

"అందచందాలను నిలుపుకునే ప్రయత్నంలో మొత్తం హారతి కర్పూరం అయిందంటావు"

తలెత్తి కన్నీళ్ళగుండా అతన్ని చూసి తల వంచుకుంది.

"ఈ వయస్సులో ఇంకెక్కడా అతనికి ఉద్యోగం రాదు. నిజమే ఇరుగుపొరుగు మధ్య దర్జాగా బ్రతికినవాళ్ళు ఇప్పుడు కష్టాలమ్మడం కష్టంకదూ."

"అవును. ఆత్మహత్య చేసుకోవాలి కుటుంబమంతా" అని కాసేపాగి, "మీరు దయతలచక పోతే" అంది.

"భిక్ష నాతోనే మొదలా?"

"అవును. నామీద కోపం నా కుటుంబం మీద చూపకండి"

"లాభంలేదు స్వర్ణా"

వెక్కివెక్కి ఏడిచింది. "నా ముఖం చూసయినా జాలిపడతారని ఆశపడ్డాను"

"జాలిపడతాను—నిన్ను చూసే. మీ ఆయన ఉద్యోగం రక్షించుకోవడం నీ చేతుల్లో వుంది"

తలెత్తి "ఎలా? ఏం చేయమన్నా చేస్తాను అందుకు" అంది స్వర్ణ.

"నువ్వు నాకు కావాలి"

అదిరిపడింది స్వర్ణ "అంటే?"

"సింపుల్. ఏ చేత్తో నన్ను కొట్టావో. ఆ చేత్తోనే నన్ను స్వీకరించాలి. ఈ నల్లటి శరీరం నిన్ను కౌగలించుకోవడం భరించాలి. ఒక్కసారికి నువ్వు నాకు కావాలి"


"ఛీ, అదేం కోరిక?"

"ఆల్‌రైట్. మరిచిపో. కోరికా మరిచిపో. ఉద్యోగమూ మరిచిపో. రాణిలాగా, ఘనంగా బ్రతికిన నీ బతుకు చుట్టుపక్కలవారి ముందు నవ్వులపాలు కానీయి. లంచంతో వెలిగిన వెలుగుమీద ఎవ్వరికీ సానుభూతి వుండకపోగా మీరు పాడయిపోతే ఆనందం కలుగుతుందని గుర్తుంచుకో. ఏ బంధువులయితే నిన్ను, నీ సంపదనీ మెచ్చుకున్నారో వాళ్ళే నిన్ను—ముఖ్యంగా నిన్ను—హేళన చేస్తారు 'తన షోకులకి మొగుడిని నాశనం చేసింది' అని ఎత్తి పొడుస్తారు".

స్వర్ణ మాట్లాడలేదు.

"అవన్నీ సుఖమో, నేను చెప్పినది తేలికో ఆలోచించుకో. రెండవ కంటివాడికి తెలియదు—

దానం —ఎన్ ఎన్ ఆర్






## అవసరం

రమేష్ గదికోసం ఓ లాడ్జికి వెళ్ళాడు.

"ఇంతకుముందు నేను వుండివచ్చిన లాడ్జి యజమాని గది ఖాళీచేసి వస్తుంటే భోరున ఏడ్చాడు తెల్సా?" అన్నాడు తనగురించి చెప్పుకుంటూ.

"అలాటి అవసరం మాకు కలగదు లెండి. మేం అద్దె ముందే వసూలు చేస్తాం" అన్నాడు లాడ్జి అతను.

—బి.పి. వాట్సన్ (గోదావరిఖని)

నీకూ నాకూ తప్ప. చిన్ననాటి పరిచయంవలన సాయం చేశాడనుకుంటాడు మీ ఆయన.

ఇప్పుడు కాదు. నీకిందుకు ఇష్టమయితే రేపు సాయంత్రం రావాలి. అందంగా ముస్తాబు అవ్వాలి. మనస్ఫూర్తిగా రావాలి.

రేపు సాయంత్రం వస్తే సరేసరి. లేకపోతే ఎల్లుండి నీ భర్తకి ఉద్యోగం ఖాళీ. అలా ఉద్యోగం తీయగలనో లేనో మీ ఆయన్ని అడుగు. 'తీయగలడు' అని ఆయన అంటేనే రా. అరగంటలో వెళ్ళిపోదువుగాని. చెప్పాను కదా మూడో మనిషికి తెలియదు. నీ పాతివ్రత్యం చెడదు. ఇక వెళ్ళు" అన్నాడు శ్రీధర్.

మర్నాడు సరిగ్గా అదే సమయానికి లోపలికి అడుగుపెట్టింది స్వర్ణ. "వచ్చాను. ఈ శరీరం మీరు వాడుకోవచ్చును" అంది తల వంచుకుని.

నవ్వుతూ తలుపేశాడు శ్రీధర్ "అలా బలిపశువులా వస్తే నాకేం ఆనందం? నువ్వే రావాలి ముందుకి. నన్ను కొట్టి తోసేసిన దానివి నువ్వుకదా. ఈ నల్లటి శరీరంకోసం నువ్వే ముందుకువచ్చి నన్ను చేతుల్లోకి తీసుకోవాలి. కమాన్" అని నవ్వి "మనమధ్య అయిదడుగుల దూరం ఉంది. కావాలంటే కళ్ళు మూసుకుని అయిదడుగులు వేయి. అప్పుడు నా చేతుల్లో ఉంటావు" అన్నాడు.

కళ్ళు మూసుకుని అయిదడుగులూ వేసింది స్వర్ణ. ఎవ్వరూ తగలకపోవడంతో మరో అడుగు వేసింది. మరో అడుగూ వేసింది. అప్పుడు కళ్ళు తెరిచింది.

# స్నేహలత

* ఎస్. శివభాస్కర రెడ్డి

బి.ఇ. వయసు 20 సం॥లు. కలం స్నేహం, సినిమాలు చూడడం పుస్తక పఠనం హాబీలు 317, 8వ క్రాస్, విల్సన్ గార్డెన్స్, బెంగుళూరు 27

* కె. వెంకటరామశర్మ

బి.కాం. మొదటి సం. వయసు 21 సం॥లు ఫొటోగ్రఫీ స్టాంప్ కలెక్షన్ కవితలు కథలు వ్రాయడం చదరంగం హాబీలు 65/సి, సంజీవరెడ్డి నగర్ హైదరాబాదు 500038

* ఆర్. వేణుగోపాల్ రెడ్డి

బి.యస్సీ వయసు 21 సం॥లు. క్రికెట్ ఆడడం, సినిమాలు చూడడం హాబీలు. 16-2-61/ఎ/5, అక్బర్ బాగ్ న్యూ మలక్ పేట్, హైదరాబాద్ 500036

* యం. షణ్ముఖరావు

బి.యస్సీ. వయస్సు 20 సం॥లు. మార్షల్ ఆర్ట్స్, కలం స్నేహం స్విమ్మింగ్, ప్రకృతి ఆరాధన అభిరుచులు సాగోల్ పెన్సిప్, రేపల్లె-522265.

* కె. సుధ

బి.కాం. చెనిసు. వయసు 22 సం॥లు. టి.వీ. వీడియో చూడటం, పుస్తకాలు చదవడం కలం స్నేహం అభిరుచులు. పి. ఓ బాక్స్ నెం. 1548 అల్-ఎఇన్ (యు.ఎ.ఇ.) అబు-ధాబి.

* కె. వాసుదేవ్

ఇంటర్ వయసు 22 సం॥లు. రేడియో వినడం, సాహిత్య పఠనం, కలం స్నేహం హాబీలు. ఆర్నకొండ పోస్ట్, గంగాధర తాలూకా, కరీంనగర్ జిలా-505415.

* పిహెచ్. వరలక్ష్మి చౌదరి

వయసు 18 సం॥లు. సినిమాలు చూడడం. రేడియో వినడం కలం స్నేహం హాబీలు ఇంటి నెం. 8/11/166 కొండూరువారి వీధి వరంగల్.

* కళాశిల్ అశోక్

వయస్సు 23 సం. హాస్టల్ "ఇ", రూమ్‌నెం. 7, ఉస్మానియా క్యాంపస్ హాబీలు. కలం స్నేహం, క్రికెట్ కామెంటరీ, పాశ్చాత్య సంగీతం వినడం, సినిమాలు చూడటం, స్టాంపుల సేకరణ.

* వై. శ్రీనివాసులు

వయస్సు 20 సం॥లు. బి. ఏ. కలం స్నేహం, పత్రికా పఠనం, క్రికెట్ కామెంటరీ వినడం, నవలా పఠనం సినిమాలు చూడడం, అభిరుచులు. కేరాఫ్ ఇం. నెం. 17-7-395/1 యాకుత్ పుర బ్రాహ్మణవీధి. 500023 హైద్రాబాద్

* పి. పరమేశ్

వయసు 17 సం॥లు. ఎల్. పి. ఇ. పుస్తకాలు చదవడం సినిమాలు చూడడం, కలం స్నేహం అభిరుచులు. ఇంటినెం. 5/165. చిన్మయనగర్, ఇంజనీరింగ్ కాలేజీ రోడ్, అనంతపూర్-2

* డి. శ్రీకాంత్ భట్

వయసు 16 సం॥లు. 10 వ తరగతి, శారంబోర్డు, క్రికెట్ ఆడడం, కలం స్నేహం హాబీలు 139 ఎ. టి. పి. ఏరియా, తిరుపతి-517501.

* బి. చిన్న రామారావు

వయసు 20 సం॥లు. కథలు కవితలు రాయడం, నాటకాలు వేయడం సినిమాలు చూడడం హాబీలు లోగిస-531277, విజయనగరంజిల్లా.

* యస్. రమేష్‌బాబు

వెట్ మెడికో. వయసు 19 సం॥లు కారమ్స్ ఆడటం, క్రికెట్ కామెంట్రీ వినడం, నవలా పఠనం హాబీలు. పి. వి. యస్సీ. హాస్టల్, రూం నెం. 65 తిరుపతి-517502

* బి. రామమోహన్‌రావు

బి. యస్సీ. వయసు 25 సం॥లు. సినిమాలు చూడడం, పత్రికా పఠనం నెం. టి పోర్ట్స్, బి. టి. పి. యస్. ఇబ్రహీంపట్నం-521456 కృష్ణా జిల్లా.

---

దూరంగా గది గుమ్మందగ్గర నిలబడి ఉన్నాడు శ్రీధర్ నవ్వుతూ!

తెల్లబోయింది స్వర్ణ.

"ఇప్పుడు గ్రహించావా నా ఉద్యోగహోదా ఎటువంటిదో? ఉద్యోగం వెయించగలను, తీసేయగలను"

"అవును అందుకేగద వచ్చాను"

"ఏ నలుపుని అసహ్యించుకున్నావో ఆ నల్లటి మనిషికి నిన్ను నువ్వు అర్పించుకునేందుకు సిద్ధపడ్డావు. అంతటిది నాఉద్యోగం అవునా?"

"అవునూ, అవునూ, చాలా గొప్పవారు. మా పొట్టలు కొట్టగలరు. మమ్మల్ని దోచుకోగలరు, కాదనలేదే!" అంది ఏడుపు అతనికి కనబడకుండా ఆపుకుంటూ.

గబగబ ఆమెకు దగ్గరగావచ్చి చేయిపుచ్చుకున్నాడు శ్రీధర్ "నా వెంటా" అంటూ బెడ్‌రూంలోకి తీసుకువెళ్ళాడు. "చూశావా, ఎంత ఖరీదుగా ఉందో గది! ఇటురా—ఈబీరువాలు చూశావా? ఈ ఫ్రిజ్ చూశావా. ఈ ఎ సి చూశావా? ఇవన్నీ కష్టార్జితాలు మీలాగా లంచంకాదు. ఇటు చూడు నా ఆల్బం. ఈ మొదట ఉన్న ఫొటో ఎవరిది?"

చూసి అదిరిపడింది స్వర్ణ. తనదే!

"ప్రేమతో పూజిస్తున్నాననుకోకు. నా ఈ సంపద, ఈ ఉద్యోగ హోదా – అన్నిటికీ కారణం నువ్వు. నాలో నువ్వు రెచ్చగొట్టిన పౌరుషం– అందం, చదువు, ఉద్యోగం, డబ్బు–ఉండవలసిన వీటిలో ఒక్క డబ్బు తప్పిస్తే నీకేం ఉంది?" అని అడిగావు.

ఇప్పుడు అందంతప్ప నాకు లేనిదేముంది? అందంగా ఉండకపోయినా నీలాంటి అందకత్తె నా చేతుల్లో వాలేందుకు వచ్చింది, చాలదూ? దీనికంతటికీ కారణం నువ్వే. అందుకు నీ ఫొటో పెట్టుకున్నాను – నాలోని పౌరుషం చావకుండా ఆపౌరుషమే లేకపోతే కష్టపడి చదివేవాడినికాదు. ఇంతవాడిని అయేవాడిని కాను" అని "గాయత్రీ" అని పిలిచాడు పెద్దగా.

వంటింట్లోంచి ఒకమ్మాయి పాపాయినెత్తుకుని వచ్చింది.

"ఇదుగో నా భార్య. నీలాగా ఎర్రగాఉందో నల్లగా ఉందో నాకు తెలియదు కాని నాఆల్బంలో నీ ఫొటో చూసి కూడా ఒక్కరోజున కూడా "ఈమె ఎవరు?" అని అడగని మనిషి! అంతటి హృదయ సౌందర్యంగలది! నాక్కావలసిన అందం అదే!"

స్వర్ణ తెల్లబోయి గాయత్రివంక చూసింది.

"నమస్కారమండి" అంది గాయత్రి చిన్నగా నవ్వుతూ.

శ్రీధర్‌నవ్వి "వదినగారికి ఉట్టి నమస్కారమేనా – నిన్న నేను తెచ్చిన చీర తీసుకురా. పాపాయిని వాళ్ళత్తయ్యచేతికివ్వు" అని "ఈరోజే వచ్చింది మా ఆవిడ. అందుకే నిన్నివాళ రమ్మన్నాను. మీ ఆయన ఉద్యోగానికేమీ భయంలేదు. అయితే ఇకనుంచీ పైన కూడా కమీషన్ తీసుకోవద్దను. లంచం అసహ్యం. ఈ బుద్ధి చెబుదామనే"...

అతను మాట పూర్తిచేయకుండానే పాపాయిని ముద్దులతో ముంచేస్తోంది స్వర్ణ. అయితే ఆమె కన్నీటితో వాడి ముఖం అంతా తడిసిపోతోందని శ్రీధర్‌కి తెలుసు.